

ఎమ్మెల్యే కృష్ణారావును కలిసిన శ్రీశ్రీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడు దుర్గేశ్‌ముదిరాజ్, జనరల్ సెక్రెటరీ కిట్టు తదితరులు

ఎమ్మెల్యే మాధవరంను కలిసిన శ్రీశ్రీనగర్ కమిటీ

బాలానగర్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): బాలానగర్ డివిజన్ శ్రీశ్రీనగర్‌లో ఈ నెల 17న జరిగిన శ్రీశ్రీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికల్లో గెలుపొందిన నూతన కమిటీ సభ్యులు బుధవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును క్యాంపు కార్యాలయంలో కలిశారు. నూతన అధ్యక్షుడు పులబోయిన దుర్గేష్ ముదిరాజ్, జనరల్ సెక్రెటరీ కిట్టును ఎమ్మెల్యే సత్కరించి బస్తీ అభివృద్ధి కోసం పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బస్తీ నాయకులు కిష్టయ్య, మహేందర్‌యాదవ్, చంద్రమ్మ, సురేశ్, తదితరులు పాల్గొన్నారు.

మహిళగా మారేందుకు వ్యభిచార గృహం..

ట్రాన్స్‌జెండర్ అరెస్ట్

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): శస్త్ర చికిత్స చేయించుకొని పూర్తిస్థాయిలో మహిళగా మారేందుకు అవసరమైన డబ్బు కోసం వ్యభిచార గృహాన్ని నిర్వహిస్తున్న ట్రాన్స్‌జెండర్‌ను కేపీహెచ్‌బీ పోలీసులు అరెస్ట్ చేశారు. వ్యభిచార గృహంలో ఉన్న మహిళను కాపాడటంతోపాటు కస్టమర్‌ను అరెస్ట్ చేశారు. ఒడిషాకు చెందిన ట్రాన్స్‌జెండర్ మహేశ్వర్ పట్నాయక్ అలియాస్ ప్రియాంక దాస్ (29) మహిళ వలే దుస్తులు ధరించడంతోపాటు ఒడిషాలో ఓ గురువు వద్ద ఉన్న సమయంలో వ్యభిచారం చేసేవాడు. ఆరేళ్ల క్రితం వైజాగ్‌కు చెందిన వరుణ్‌ను వివాహం చేసుకొని వైజాగ్‌లో కాపురం పెట్టారు. వరుణ్‌తో విడిపోయిన ప్రియాంకదాస్ నగరానికి చేరుకొని హోటల్‌లో బిర్యానీ సెంటర్‌లో పనికి చేరింది. పూర్తిస్థాయిలో మహిళగా మారడానికి అవసరమైన డబ్బుకోసం మహిళలను రప్పించి వ్యభిచార గృహం నిర్వహించడం ప్రారంభించింది. పక్కా సమాచారమందుకున్న కేపీహెచ్‌బీ పోలీసులు ప్రియాంక దాస్ ఇంటిపై దాడి చేసి, మహిళతోపాటు కస్టమర్‌ను అదుపులోకి తీసుకున్నారు. మహిళను రెస్క్యూహోమ్‌కు తరలించి, మహేశ్వర్ పట్నాయక్ అలియాస్ ప్రియాంక దాస్, కస్టమర్ గౌస్‌పై కేపీహెచ్‌బీ పోలీసులు కేసు నమోదు చేశారు.



కొందుర్గు పోలీస్ స్టేషన్ ఆవరణలో బాల కార్మికులు

బాల కార్మికులకు విముక్తి

- జార్ఖండ్ నుంచి తెలంగాణకు అక్రమంగా తరలింపు
- ఎన్‌హెచ్‌ఆర్‌సీకి అప్పగించిన సైబరాబాద్ పోలీసులు

కొందుర్గు, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): జార్ఖండ్ నుంచి తెలంగాణకు అక్రమంగా తరలించిన ఆరుగురు బాల కార్మికులను గుర్తించి వారికి విముక్తి కల్పించిన ఘటన బుధవారం రంగారెడ్డి జిల్లా కొందుర్గు పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సైబరాబాద్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తమ పిల్లలకు పరిశ్రమల్లో పనులు కల్పిస్తామని చెప్పి అక్రమంగా ఇతర రాష్ట్రాలకు తరలించారని కొందరు తల్లితండ్రులు జార్ఖండ్ రాష్ట్రం బోరియో పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అప్రమత్తమైన అక్కడి పోలీసులు యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ సెక్షన్ 43 ప్రకారం 62/2025 సెక్షన్ కింద కేసు నమోదు చేశారు. బాలబాలికలను ఇతర రాష్ట్రాలకు తరలించిన విషయం ఆ రాష్ట్రంలో దావనంలా వ్యాపించడంతో జాతీయ మానవహక్కుల సంఘం రంగంలోకి దిగింది. బాల బాలికలను ఏ రాష్ట్రానికి తరలించారన్న విషయంపై ఆరా తీయగా జార్ఖండ్ నుంచి రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలం రాంచంద్రాపురానికి తరలించి సమీపంలో ఉన్న ఓ పరిశ్రమలో పని చేయిస్తున్నట్లుగా గుర్తించారు. ఈ విషయాన్ని ఎన్‌ఎచ్‌ఆర్‌సీ బృందం సభ్యులు సైబరాబాద్ కమిషనరేట్‌లో మంగళవారం ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. కమిషనరేట్‌లో ఉన్న పోలీస్ ఉన్నతాధికారులు కొందుర్గు పోలీసులకు సమాచారం అందించి జాతీయ మానవ హక్కుల బృందానికి సహకరించాల్సిందిగా ఆదేశించారు. రాంచంద్రాపూరం సమీపంలో ఒక గెస్ట్‌హౌస్‌లో ఉంచినట్లు సమాచారం అందుకున్న కొందుర్గు పోలీసులు ఎన్‌హెచ్‌ఆర్‌సీ బృందానికి సమాచారం ఇచ్చి దాడులు నిర్వహించారు. జార్ఖండ్‌కు చెందిన ఐదుగురు బాలికలు, ఒకబాలుడిని ఎన్‌హెచ్‌ఆర్‌సీ బృందానికి అప్పగించారు. వారిని బృందం సభ్యులు జార్ఖండ్‌కు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం.

పోలీసుల అదుపులో ఆరుగురు మహిళలు

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి) : భాగ్యనగర్ కాలనీ అల్లూరి ట్రేడ్ సెంటర్ వద్ద బహిరంగ ప్రదేశంతో లైంగిక, అశ్లీల చర్యలకు పాల్పడుతున్న ఆరుగురు మహిళలను కూకట్‌పల్లి పోలీసులు ఈనెల 19న రాత్రి అదుపులోకి తీసుకున్నారు. బుధవారం కూకట్‌పల్లి తహసీల్దార్ ఎదుట హాజరు పర్చగా నలుగుర్ని ఏడు రోజులపాటు సంగారెడ్డి జైలుకు పంపారు. మరో ఇద్దరిపై బైండోవర్ నోటీసులు ఇచ్చి పంపించారు. పాదచారులు, ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న వారిపై నిరంతరం మహిళా పోలీస్ సిబ్బంది నిఘా పెడుతుందని ఎస్సై నరసింహా తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో లైంగిక, అశ్లీలతకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు.



బస్తీలో సంతకాల సేకరణ ద్వారా నిరసన ప్రదర్శన చేపట్టిన సీపీఎం నాయకులు బిలాపురం రాజశేఖర్, విజయ, తదితరులు

దిల్‌కుషనగర్‌కు బస్ పునరుద్ధరించండి: సీపీఎం

బాలానగర్, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): బాలానగర్ డివిజన్ దిల్‌కుషనగర్‌లో బస్ సౌకర్యాన్ని కల్పించాలని సీపీఎం పార్టీ నాయకులు బుధవారం సంతకాల సేకరణ చేపట్టారు. సీపీఎం పార్టీ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు బిలాపురం రాజశేఖర్ ఆధ్వర్యంలో ఎస్.వి. మోడల్ స్కూలు వద్ద ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ కొన్నేళ్లుగా జీడిమెట్ల బస్ డిపో నుంచి చింతల్ పాపిరెడ్డి నగర్, బాల్‌రెడ్డినగర్, దిల్‌కుషనగర్ కు ఆర్టీసీ బస్సు వచ్చేదని, రెండు సంవత్సరాల క్రితం రోడ్డు మరమ్మతుల కారణంగా బస్ రాకపోకలు నిలిపి వేశారని అన్నారు. కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యురాలు విజయ, స్థానిక మహిళలు సువర్ణ, భాగ్య, మాధవీలత, రమాదేవి, మాబ్జాన్, షమీం, అగ్జరీ, మున్వర్ పాష, ఫయాజ్, ఫరూక్ పాల్గొన్నారు.



హస్మత్‌పేట ఛత్రిగడ్డ సాంబశివ ఆలయ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ నర్సింహయాదవ్, స్థానికులు

సొంత నిధులతో ఆలయ ప్రహరీ నిర్మిస్తా: నర్సింహ

ఓల్డుబోయినపల్లి, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): ఓల్డుబోయినపల్లి డివిజన్ ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చినా అండగా ఉంటానని కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ డివిజన్ ప్రజలకు హామీ ఇచ్చారు. డివిజన్ పరిధి హస్మత్‌పేట ఛత్రిగడ్డలలో సాంబశివ ఆలయ ప్రహరీ నిర్మించాలన్న స్థానికుల అభ్యర్థనతో తన నిధులతో గోడను నిర్మిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు మట్టి శ్రీనివాస్, దామోదర్, చందూయాదవ్, మోహన్, రాకేశ్, మధు, నాగేందర్, నరేశ్, గోపాల్,అన్వర్ సింగ్, యాదగిరి కార్పొరేటర్ వెంట ఉన్నారు.

నవరాత్రి ఏర్పాట్లు షురూ

- శివారు ప్రాంతాల్లో అమ్మకానికి సిద్ధంగా ఉంచిన వినాయక ప్రతిమలు
- డెకరేషన్ దుకాణాల వద్ద బారులు తీరుతున్న మండప నిర్వాహకులు

బాలానగర్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): వినాయకచవితి సమీపిస్తుండడంతో నగరమంతా వేడుకలను ముస్తాబవుతోంది. బొజ్జగణపయ్యను మండపంలో ప్రతిష్ఠించి 9, 11 రోజులు నిత్యం కొలిచి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు కాలనీ సంక్షేమ, యువజన సంఘాల నాయకులు ఏర్పాట్లను ముమ్మరం చేశారు. బస్తీ ముఖ్య కూడళ్లు, బస్తీ ఖాళీ స్థలాల్లో మండపాలను ఏర్పాటు చేసే పనిలో నేతలంతా బిజీగా ఉన్నారు. లంబోదరుడికి ఉదయం సాయంత్రం పూజలు నిర్వహించేందుకు పంతుళ్లను ఇప్పటి నుంచే బుక్ చేసుకుంటుండడంతో అర్చకులకు కూడా గిరాకీ పెరిగింది. ధూల్‌పేట, మియాపూర్, ఓల్డుబోయినపల్లి, శేరిలింగంపల్లి, షాపూర్‌నగర్, పటాన్ చెరువు తదితర ప్రాంతాలలో రాజస్థానీ కళాకారులు ప్లాస్టర్ ఆఫ్ పారీస్‌తో పాటు మట్టి వినాయక ప్రతిమలను సిద్ధం చేయడంతో అమ్మకాలు మొదలయ్యాయి. మండపాలను ఏర్పాటు చేసేందుకు కావాల్సిన డెకరేషన్, రంగు రంగుల విద్యుత్ దీపాలను విక్రయించే దుకాణాలలో ప్రజల తాకిడి పెరిగింది.



మూసాపేట్ లో భారీ గణనాథుడితో నిర్వాహకులు

మూసాపేట్ భారీ గణనాథుడు ముస్తాబు

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): మూసాపేట్ భారీ గణనాథుడికి బుధవారం పూజలు చేసి రంగులు అద్దే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. 30 అడుగుల ఎత్తు ఉన్న గణపయ్యను నెలరోజులుగా ఇక్కడే గతంలో ఖైరతాబాద్ గణేషుడు తయారు చేసిన కుటుంబ సభ్యులే తయారు చేస్తున్నారు. కూకట్‌పల్లి పరిసర ప్రాంతాల్లో అతిపెద్ద విగ్రహంతో పాటు శోభాయాత్ర అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. నవ యువక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 11 రోజుల పాటు ఉత్సవాలు వైభవోపేతంగా నిర్వహించి కూకట్‌పల్లి ఐడీఎల్ లేక్‌లో నిమజ్జనం చేస్తారు.



బాలానగర్‌లో గణేష్ మండపాల ఏర్పాట్లలో యువకులు



బాలానగర్‌లో గణేష్ విగ్రహాలకు రంగులద్దుతున్న యువకుడు



మియాపూర్‌లో అమ్మకానికి సిద్ధంగా ఉంచిన విగ్రహాలు



దుకాణాల వద్ద మండప నిర్వాహకుల రద్దీ

కరెంటు స్తంభాలపై కేబుళ్ల తొలగింపు



బాలానగర్ రాజా కాలనీలో డిష్ నెట్ కేబుల్ వైర్లను తొలగిస్తున్న సిబ్బంది



లక్ష్మీ నగర్ వద్ద కేబుల్ వైర్లను తొలగిస్తున్న విద్యుత్ శాఖ సిబ్బంది

బాలానగర్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): కరెంటు స్తంభాలపై ఉన్న డిష్ కేబుల్ వైర్ల తొలగింపును విద్యుత్ అధికారుల ఆదేశాలతో సిబ్బంది తొలగించారు. బోయిన పల్లి డివిజన్ పరిధిలోని బాలానగర్, రాజూ కాలనీ ఓల్డుబోయినపల్లి, ఫతేనగర్‌లో ఉన్న కరెంటు స్తంభాలపై ఉన్న కేబుళ్లను తొలగించారు. బుధవారం విద్యుత్ అధికారులతో డిష్ కేబుల్ ప్రతినిధుల చర్చలు సఫలం కావడంతో తొలగింపును నిలిపి వేసినట్లు తెలిసింది. అయితే స్తంభాలపై డిష్, నెట్ కేబుళ్లను తొలగించడంతో పలుచోట్ల వినియోగదారులు సిగ్నల్స్ లేక అసౌకర్యానికి గురయ్యారు.

అల్లాపూర్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్‌లోని పలు కాలనీలలోని విద్యుత్ స్తంభాలకు అక్రమంగా కట్టిన ఇంటర్‌నెట్, కేబుల్ టీవీలకు సంబంధించిన కేబుల్ వైర్లను విద్యుత్ అధికారులు తొలగించారు. ఈ సందర్భంగా కొండాపూర్ ఏఈ రాకేష్ కుమార్ గౌడ్, విద్యుత్ శాఖ సీఎండీ ముషరఫ్ ఫారూఖీ ఆదేశాలకు అనుగుణంగా స్తంభాలకు కట్టిన కేబుళ్లను తొలగిస్తున్నట్టు తెలిపారు. ప్రజల భద్రత విషయంలో రాజీ లేదన్న ఆయన ముందు కూడా కేబుళ్ల అక్రమంగా విద్యుతీగలకు కడితే చట్టరీత్యా చర్యలు ఉంటాయని హెచ్చరించారు.



కార్పొరేటర్‌కు వినతి పత్రాన్ని అందిస్తున్న సంక్షేమ సంఘం ప్రతినిధులు

భూగర్భ పైప్‌లైన్ సమస్య పరిష్కరించాలి

అల్లాపూర్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ హరినగర్‌లో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ శిథిలావస్థకు చేరుకుందని, దాని కారణంగా నిత్యం మురుగు అంతా రోడ్డుమీదే పారుతుందని, ఈ విషయమై కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు బుధవారం కార్పొరేటర్ సబీహా బేగంను కలుసుకుని సమస్యను పరిష్కరించాలంటూ వినతి పత్రాన్ని అందించారు. రోజూ మురుగుతో విద్యార్థులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై సబీహా బేగం మాట్లాడుతూ.. హరినగర్ భూగర్భ లైను అంశం జలమండలి జనరల్ మేనేజరుతో మాట్లాడానని, సత్వరమే సమస్యకు పరిష్కారం అందించే దిశగా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో హరినగర్ సంక్షేమ సంఘం సభ్యులు నర్సింహ, యాదగిరి, రత్నం, యాది, విజయ్, ఆకాష్, గణేష్, శ్రీను, దేనందం, పద్మ పాల్గొన్నారు.



వడ్డేపల్లి రాజేశ్వరరావుతో సీనియర్ సిటిజన్స్ కమిటీ సభ్యులు

రాజేశ్వరరావును కలిసిన సీనియర్ సిటిజన్స్ సంక్షేమ సంఘం సభ్యులు

హైదర్‌నగర్, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ ఫేజ్-3 సీనియర్ సిటిజన్స్ సంక్షేమ సంఘం భవనం విస్తరణకు మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ నిధులు మంజూరు చేయడం పట్ల కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బుధవారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావును ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. సీనియర్ సిటిజన్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని భవనం విస్తరణకు నిధులు మంజూరు చేయడం సమాజానికి మేలు కలిగించే నిర్ణయమన్నారు.

సీపీఐ మహాసభలకు తరలిన నాయకులు

హైదర్‌నగర్, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): సీపీఐ తెలంగాణ రాష్ట్ర మహాసభలు గాజులరామారాం మహారాజ ఫంక్షన్‌హాల్‌లో బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా కూకట్‌పల్లి మండలం నుంచి సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కృష్ణ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు.

మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీకి ఘన నివాళి



కేపీహెచ్‌బీలో రాజీవ్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పిస్తున్న బండి రమేష్



రాజీవ్ సర్కిల్ వద్ద ఆల్విన్‌కాలనీ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రావు, నాయకులు



ఆల్విన్‌కాలనీలో నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్, నాయకులు

కేపీహెచ్‌బీకాలనీ, కూకట్‌పల్లి, బాలానగర్, హైదర్‌నగర్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి) : ఐటీ రంగంలో సంస్కరణలు తెచ్చిన మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీని భరతజాతి ఎన్నటికీ మర్చిపోదని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్ అన్నారు. రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను బుధవారం కేపీహెచ్‌బీలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. నెక్సస్ మాల్ ఎదురుగా ఉన్న రాజీవ్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేష్ పూలమాల వేసి నివాళులర్పించారు. మూసా పేట ఇందిరాగాంధీ విగ్రహం వద్ద రాజీవ్ గాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తూమువేణు, నాగిరెడ్డి, ఎల్లేశ్‌యాదవ్, వెంకటేశ్వర్‌రావు, భాస్కర్, నర్సింహా, సంతోష్ తదితరులు పాల్గొన్నారు. బాలానగర్ కాంగ్రెస్ నాయకులు రాజీవ్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎస్సీ, బీసీ సెల్, సేవాదళ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజీవ్‌గాంధీ జయంతిని పురస్కరించుకుని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ తన కార్యాలయంలో నాయకులతో కలిసి రాజీవ్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నాయకులు సమ్మారెడ్డి, రాజ్యలక్ష్మీ, సౌందర్య, అరుణ. మంజుల, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



అల్లాపూర్ ప్రధాన రహదారి నాలా కల్వర్టు వద్ద రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెత్త



ఖైతలాపూర్ ఫ్లైఓవర్ వద్ద చెత్త కుప్పలు

అంతా చెత్తమయం

- రోడ్ల పక్కనే చెత్తాచెదారం
- దుర్గంధంతో ప్రజల ఇబ్బందులు

అల్లాపూర్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో రహదారుల పక్కనే చెత్తను పడేస్తుండడంతో ఆ ప్రాంతం మినీ డంపింగ్ యార్డును తలపిస్తోంది. అధికారులు ఎప్పటికప్పుడు తొలగిస్తున్నామని చెబుతున్నా.. రోడ్ల పక్కనే చెత్త దర్శనమిస్తూనే ఉంది. అసలే వానాకాలం.. ఆపై రోడ్ల పక్కనే చెత్త ఉండడంతో ఆ దారి గుండా వెళ్లాలంటే దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు, వాహనదారులు వాపోతున్నారు.

పడకేసిన పారిశుధ్యం

అల్లాపూర్‌లో పారిశుధ్యం పడకేసింది. ప్రధాన రహదారిలోని గాయత్రినగర్, లక్ష్మీనగర్ మధ్యనున్న నాలా కల్వర్టు వద్ద రోడ్డుకు ఇరువైపులా చెత్త పేరుకుపోయింది. వివేకానందనగర్ నుంచి బ్యాంక్ కాలనీ మలుపు వద్ద, శివబస్తీ బోరబండ ఎంఎంటీఎస్ రైల్వేస్టేషన్ సమీపంలోనూ అదే పరిస్థితి. కొత్తూరు సీతయ్యనగర్ కాలనీలో చెత్త తరలించకపోవటంతో కార్పొరేటర్ సబీహాబేగం వద్ద స్థానికులు మొరపెట్టుకున్నారు. స్పందించిన ఆమె స్వయంగా అక్కడకు వెళ్లి క్షేత్ర స్థాయిలో పర్యటించి అధికారులతో మాట్లాడారు. ఇకనైనా బల్దియా అధికారులు స్పందించి రహదారుల పక్కనే ఉన్న చెత్తను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.



కొత్తూరు సీతయ్యనగర్‌లో పేరుకుపోయిన చెత్తను కార్పొరేటర్ సబీహబేగంకు చూపిస్తున్న స్థానికులు (ఫైల్)

మూడు నెలలుగా ఇంతే..!

అల్లాపూర్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ గాయత్రి నగర్ కాలనీలో మూడు నెలలుగా రాత్రిళ్లు వీధి దీపాలు వెలగటం లేదని స్థానికులు వాపోతున్నారు. అసలే వీధి కుక్కల బెడద ఉందని, ఆపై విద్యుద్దీపాలు వెలగకపోవడంపై సీనియర్ సిటిజన్స్‌కు, చిన్న పిల్లల సంచారం కష్టతరం అయిందంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు శ్రద్ధ చూపాలని, వీధుల్లోని విద్యుత్ దీపాలకు మరమ్మతులు చేపట్టాలని కోరారు.



ఇళ్లలో లైట్లు వేసి ఉన్నా, వీధుల్లో వెలగని దీపాలు



ఆల్విన్‌కాలనీలో ర్యాలీ నిర్వహిస్తున్న ఎంటమాలజీ విభాగం అధికారులు

దోమల నియంత్రణపై అవగాహన

హైదర్‌నగర్, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి డిప్యూటీ కమిషనర్ ఆదేశాలతో ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా ఎంటమాలజీ సిబ్బంది బుధవారం ఆల్విన్‌కాలనీ ఫేజ్-1లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంటమాలజీ ఫీల్డ్ అసిస్టెంట్ నరసింహులు సిబ్బందితో కలిసి దోమకాటు ద్వారా వచ్చే వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. దోమకాటు వల్ల వచ్చే డెంగీ, మలేరియా, చికెన్‌గునియా, ఫైలేరియా వ్యాధుల నుంచి రక్షించుకోవాలంటే ఇల్లు, ఇంటి బయట నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడంతో పాటు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.



సమావేశంలో పాల్గొన్న సీపీ అవినాష్ మహంతి, డీసీపీలు

వినాయకచవితి వేడుకలపై సీపీ సమన్వయ సమావేశం

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): నగరంలో ఘనంగా నిర్వహించే వినాయకచవితి వేడుకలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి అధికారులకు సూచించారు. కమిషనరేట్‌లో బుధవారం అన్ని విభాగాల అధికారులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ఏడాది భారీ ఎత్తున వేడుకలు నిర్వహిస్తున్నందున బందోబస్తు ఏర్పాట్లతో పాటు భక్తులకు ఇతర సదుపాయాలు కల్పించాలని సూచించారు. మండపాల వద్ద ఏర్పాట్లు, సీసీ కెమెరాలు, నిమజ్జన రూట్‌మ్యాప్‌పై చర్చించారు. గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు సూచించిన సదుపాయాలు ఏర్పాటు చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో డీసీపీలు, ఏసీపీలు, విద్యుత్, వాటర్ వర్క్స్, ఆరోగ్య శాఖ అధికారులతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.



గొడుగులు పంపిణీ చేస్తున్న రవికుమార్‌యాదవ్

ఉచితంగా గొడుగుల పంపిణీ

గచ్చిబౌలి, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): ప్రజా సంక్షేమం, వారి అభ్యున్నతికి కృషి చేసే పార్టీ బీజేపీ అని నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి రవికుమార్‌యాదవ్ అన్నారు. బుధవారం శేరిలింగంపల్లి మసీద్‌బండలోని బీజేపీ కార్యాలయంలో ఉచితంగా గొడుగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి రవికుమార్‌యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై జీహెచ్‌ఎంసీ పారిశుధ్య కార్మికులు, పేదలకు గొడుగులు పంపిణీ చేశారు. అనంతరం స్థానిక యువకులు బీజేపీలో చేరారు. వారికి రవికుమార్‌యాదవ్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో రోజురోజుకు బీజేపీ బలం పెరుగుతుందన్నారు. పీఎం మోదీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని చూసి పలువురు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు ఆకుల లక్ష్మణ్, రాజేష్‌గౌడ్, శ్రీనివాస్, శివరాజ్, పాపయ్య, పవన్, రాహుల్, హరి, జీహెచ్‌ఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.



తారానగర్ సెక్షన్ పరిధిలో కేబుల్ వైర్లు తొలగిస్తున్న అధికారులు, సిబ్బంది

ప్రమాదకరంగా ఉన్న కేబుల్ వైర్లు తొలగింపు

గచ్చిబౌలి, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని తారానగర్, గచ్చిబౌలి, టీఎన్‌జీఓకాలనీ, నల్లగండ్ల ప్రాంతాల్లో ఉన్న విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలో ప్రమాదభరితంగా ఉన్న కేబుల్ వైర్లను ఆ శాఖ అధికారులు తొలగించారు. కేబుల్, ఇంటర్‌నెట్ వైర్లు ప్రజలకు ప్రమాదకరంగా మారాయని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వీటిని తొలగిస్తున్నట్లు తారానగర్, నల్లగండ్ల ఏఈలు తెలిపారు. ఏడీఈ శివకృష్ణప్రసాద్ స్వయంగా వైర్ల తొలగింపు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. తారానగర్, నల్లగండ్ల, హుడా ట్రేడ్ సెంటర్, లింగంపల్లి తదితర ప్రాంతాల్లో కేబుల్ వైర్లను తొలగించినట్లు తెలిపారు.



వడ్డేపల్లి రాజేశ్వరరావుతో సీనియర్ సిటిజన్స్ కమిటీ సభ్యులు

రాజేశ్వరరావును కలిసిన సీనియర్ సిటిజన్స్ సంక్షేమ సంఘం సభ్యులు

హైదర్‌నగర్, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ ఫేజ్-3 సీనియర్ సిటిజన్స్ సంక్షేమ సంఘం భవనం విస్తరణకు మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ నిధులు మంజూరు చేయడం పట్ల కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బుధవారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావును ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. సీనియర్ సిటిజన్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని భవనం విస్తరణకు నిధులు మంజూరు చేయడం సమాజానికి మేలు కలిగించే నిర్ణయమన్నారు.

రేపటి నుంచి బ్రహ్మకుమారీస్ మెగా రక్తదాన శిబిరాలు

రాయదుర్గం, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో ప్రపంచ వ్యాప్తంగా అతిపెద్ద రక్తదాన శిబిరం ఈ నెల 22 నుంచి 25 వరకు నిర్వహిస్తున్నట్లు గచ్చిబౌలిలోని బ్రహ్మకుమారీస్ ప్రతినిధులు తెలిపారు. ఈ మహారక్తదాన కార్యక్రమం బ్రహ్మకుమారీస్ సామాజిక సేవా విభాగం ఆధ్వర్యంలో భారత ప్రభుత్వ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, రెడ్‌క్రాస్ సొసైటీ, రోటరీ క్లబ్, విశ్వవిద్యాలయాలు, కళాశాలు, ఎన్‌జీవోల భాగస్వామ్యంతో నిర్వస్తున్నట్లు తెలిపారు. మానవత్వం, సోదర భావంతో ఆపదలో ఉన్నవారి ప్రాణాలు కాపాడేందుకు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని బ్రహ్మకుమారీస్ ప్రతినిధులు పిలుపునిచ్చారు.



మహాసభలకు బయలుదేరిన సీపీఐ నాయకులు

సీపీఐ మహాసభలకు తరలిన నాయకులు

హైదర్‌నగర్, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): సీపీఐ తెలంగాణ రాష్ట్ర మహాసభలు గాజులరామారాం మహారాజ ఫంక్షన్‌హాల్‌లో బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా కూకట్‌పల్లి మండలం నుంచి సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కృష్ణ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. కార్యక్రమంలో శ్రీనివాస్, మనోచారి, కృష్ణచారి, నారాయణ, రాములు, ఉమాదేవి, దావీద్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

అధ్వాన రోడ్లు.. అవస్థల ప్రయాణం

- ఎడతెరిపి లేని వర్షాలతో గుంతలమయంగా మారిన రోడ్లు
- తీవ్ర ఇబ్బందులు పడుతున్న వాహనదారులు
- అధికారులు స్పందించి మరమ్మతులు చేయాలని విజ్ఞప్తి

చందానగర్, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో శేరిలింగంపల్లి ప్రాంతంలో అనేకచోట్ల రోడ్లపై వరద నీరు నిలిచి ఉంటుంది. కోట్ల రూపాయలు వెచ్చించి వేసిన రోడ్లు వరద తాకిడికి కొట్టుకుపోతున్నాయి. దీంతో మోకాళ్ల లోతు గుంతలు ఏర్పడ్డాయి. నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతోనే ఇలాంటి పరిస్థితి తలెత్తుతోందని ప్రజలు అంటున్నారు. ప్రమాదకరంగా మారిన రోడ్లపై ప్రయాణించాలంటే ద్విచక్రవాహనదారులు జంకుతున్నారు. వరద నీరు నిలిచి ఉండటంతో ఎక్కడ గుంతలు ఉన్నాయో తెలియక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు వరద నీరు నిల్వ ఉండడంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో అయితే 10 నిమిషాల ప్రయాణానికి గంట నుంచి 2 గంటల సమయం పడుతుంది.

ఈ ప్రాంతాల్లో మరీ అధ్వానం..

దీప్తిశ్రీనగర్, హెచ్‌ఎంటీ స్వర్ణపురి, ప్రశాంత్‌నగర్, మక్తా చెరువ కట్ట రహదారి, మియాపూర్,హఫీజ్‌పేట్‌లోని పలు రహదారులు, చందానగర్ జాతీయ రహదారి గంగారం వరకు, హుడాకాలనీ, మయూరినగర్, లింగంపల్లి రైలే అండర్ బ్రిడ్జ్ నుంచి పీజేఆర్ స్టేడియం వరకు వెళ్లే రోడ్డు,శేరిలింగంపల్లి డివిజన్ సురభీ కాలనీ, పీజేఆర్ స్టేడియం నుంచి హుడాకాలనీ విద్యుత్ సబ్‌స్టేషన్ వరకు, మంజీర పైప్‌లైన్ రోడ్డు ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ నుంచి విద్యావాణి హైస్కూల్ వరకు, చందానగర్ వెంకటేశ్వరస్వామి ఆలయం పాత విక్కీ ఫంక్షన్ హాల్ నుంచి బీఆర్ గ్యాస్ ఏజెన్సీ వరకు, చందానగర్ జాతీయ రహదారి నుంచి పోలీస్‌స్టేషన్ వరకు వెళ్లే రోడ్డు తదితర ప్రాంతాల్లో వరద కారణంగా గుంతలు ఏర్పడ్డాయి. అధికారులు స్పందించి ఈ ప్రాంతాల్లో వరదనీరు రోడ్లపై నిలవకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.





దీప్తిశ్రీనగర్, ప్రశాంత్‌నగర్ కాలనీలో అధ్వానంగా ఉన్న రోడ్లు



రాజీవ్‌గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ తదితరులు



కేపీహెచ్‌బీ కాలనీ రాజీవ్ సర్కిల్ వద్ద రాజీవ్‌గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఆల్విన్‌కాలనీ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రావు తదితరులు

రాజీవ్‌గాంధీకి ఘన నివాళి

హైదర్‌నగర్, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): దేశాభివృద్ధికి మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ ఎనలేని కృషి చేశారని ఆల్విన్‌కాలనీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ అన్నారు. బుధవారం రాజీవ్‌గాంధీ జయంతిని పురస్కరించుకుని తన కార్యాలయంలో రాజీవ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజీవ్‌గాంధీ దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికారన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారత్‌ను నిలిపిన ఘనత ఆయనదేనన్నారు. దేశంలో పేదరికాన్ని పారద్రోలి సమసమాజ స్థాపనకు ఆయన చేసిన కృషిని ఎప్పటికీ మరువలేమన్నారు. రాజీవ్‌గాంధీ చిన్న వయస్సులోనే హత్యకు గురికావడం దురదృష్టకరమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు సమ్మారెడ్డి, రాజ్యలక్ష్మి, సౌందర్య, అరుణ, మంజుల, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న ఎంటమాలజీ, వైద్య విభాగం అధికారులు, సిబ్బంది



ఆల్విన్‌కాలనీ ఫేజ్-1లో ర్యాలీ నిర్వహిస్తున్న ఎంటమాలజీ విభాగం అధికారులు, సిబ్బంది

దోమల నియంత్రణపై అవగాహన

- ప్రపంచ దోమల నివారణ దినోత్సవం సందర్భంగా ఎంటమాలజీ అధికారులు, సిబ్బంది ర్యాలీలు

గచ్చిబౌలి, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): ప్రపంచ దోమల నివారణ దినోత్సవం శేరిలింగంపల్లిలో ఘనంగా నిర్వహించారు. శేరిలింగంపల్లి మండల వైద్యాధికారి డాక్టర్ ఉమాదీపిక ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో శేరిలింగంపల్లి ఎంటమాలజీ విభాగం అధికారులు, సిబ్బందితో కలిసి శేరిలింగంపల్లి గోపినగర్, ఆదర్శగర్‌లో ర్యాలీ నిర్వహించారు. దోమల నివారణతో ఆరోగ్యాలను కాపాడుకోవచ్చని, వర్షాకాలంలో దోమల ఉత్పత్తి పెరుగుతోందని, తగ్గించాలంటే ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డాక్టర్ ఉమాదీపిక సూచించారు. దోమల వల్ల డెంగీ, చికెన్‌గున్యా వంటి ప్రాణాంతకమైన వ్యాధులు వ్యాప్తి చెందుతాయని, జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంటమాలజీ సిబ్బంది, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆల్విన్‌కాలనీ ఫేజ్-1లో..

హైదర్‌నగర్, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి డిప్యూటీ కమిషనర్ ఆదేశాలతో ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా ఎంటమాలజీ సిబ్బంది బుధవారం ఆల్విన్‌కాలనీ ఫేజ్-1లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంటమాలజీ ఫీల్డ్ అసిస్టెంట్ నరసింహులు సిబ్బందితో కలిసి దోమకాటు ద్వారా వచ్చే వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. దోమకాటు వల్ల వచ్చే డెంగీ, మలేరియా, చికెన్‌గునియా, ఫైలేరియా తదితర వ్యాధుల నుంచి రక్షించుకోవాలంటే ఇల్లు, ఇంటి బయట నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడంతో పాటు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

బాల కార్మికులకు విముక్తి

- జార్ఖండ్ నుంచి తెలంగాణకు అక్రమంగా తరలింపు
- ఎన్‌హెచ్‌ఆర్‌సీకి అప్పగించిన సైబరాబాద్ పోలీసులు

కొందుర్గు, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): జార్ఖండ్ నుంచి తెలంగాణకు అక్రమంగా తరలించిన ఆరుగురు బాల కార్మికులను గుర్తించి వారికి విముక్తి కల్పించిన ఘటన బుధవారం రంగారెడ్డి జిల్లా కొందుర్గు పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సైబరాబాద్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తమ పిల్లలకు పరిశ్రమల్లో పనులు కల్పిస్తామని చెప్పి అక్రమంగా ఇతర రాష్ట్రాలకు తరలించారని కొందరు తల్లితండ్రులు జార్ఖండ్ రాష్ట్రం బోరియో పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అప్రమత్తమైన అక్కడి పోలీసులు యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ సెక్షన్ 43 ప్రకారం 62/2025 సెక్షన్ కింద కేసు నమోదు చేశారు. బాల బాలికలను ఇతర రాష్ట్రాలకు తరలించిన విషయం ఆ రాష్ట్రంలో దావనంలా వ్యాపించడంతో జాతీయ మానవహక్కుల సంఘం రంగంలోకి దిగింది. బాల బాలికలను ఏ రాష్ట్రానికి తరలించారన్న విషయంపై ఆరా తీయగా జార్ఖండ్ నుంచి రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలం రాంచంద్రాపురానికి తరలించి సమీపంలో ఉన్న ఓ పరిశ్రమలో పని చేయిస్తున్నట్లుగా గుర్తించారు. ఈ విషయాన్ని ఎన్‌ఎచ్‌ఆర్‌సీ బృందం సభ్యులు సైబరాబాద్ కమిషనరేట్‌లో మంగళవారం ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. కమిషనరేట్‌లో ఉన్న పోలీస్ ఉన్నతాధికారులు కొందుర్గు పోలీసులకు సమాచారం అందించి జాతీయ మానవ హక్కుల బృందానికి సహకరించాల్సిందిగా ఆదేశించారు. రాంచంద్రాపూరం సమీపంలో ఒక గెస్ట్‌హౌస్‌లో ఉంచినట్లు సమాచారం అందుకున్న కొందుర్గు పోలీసులు ఎన్‌హెచ్‌ఆర్‌సీ బృందానికి సమాచారం ఇచ్చి దాడులు నిర్వహించారు. జార్ఖండ్‌కు చెందిన ఐదుగురు బాలికలు, ఒక బాలుడిని ఎన్‌హెచ్‌ఆర్‌సీ బృందానికి అప్పగించారు. వారిని బృందం సభ్యులు జార్ఖండ్‌కు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం.



కొందుర్గు పోలీస్ స్టేషన్ ఆవరణలో బాల కార్మికులు

హెచ్‌సీయూలో ఘనంగా ఫొటోగ్రఫీ దినోత్సవం

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం బుధవారం ఘనంగా నిర్వహించింది. ప్రొఫెషనల్, నాణ్యమైన చిత్రాలకు అవసరమైన ఫీచర్లు, లైటింగ్ టెక్నిక్‌లు, ఫ్రేమింగ్ అన్వేషణ తదితర అంశాలపై నిపుణులు అవగాహన కల్పించారు. ఫొటో ప్రదర్శనను వర్సిటీ వీసీ బీజేరావు, సినిమాటోగ్రాఫర్ (బాహుబలి ఫేమ్) కె.కె.సెంథిల్, ఎస్‌ఎన్ స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కమ్యూనికేషన్ డీన్ ఎమ్మెస్ శివరాజు ప్రారంభించారు. సినిమాటోగ్రాఫర్ సెంథిల్ మాట్లాడుతూ సమాజంలో ఫొటోగ్రఫీకి ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. ఫొటోగ్రాఫర్ వెంకీ, వన్యప్రాణి ఫొటోగ్రాఫర్ సంజీవ్ శివ, హర్ష వడ్లమాని ఫొటోగ్రఫీ పాత్ర గురించి మాట్లాడారు. పలు రకాల ఫొటోలతో ఏర్పాటు చేసిన ప్రదర్శన సందర్శకులను ఆకట్టుకుంది.



ఫొటో ప్రదర్శనను తిలకిస్తున్న విద్యార్థినులు



కార్యక్రమంలో పాల్గొన్న వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులు, ఎస్కీ డైరెక్టర్ రామేశ్వర్‌రావు

ఎస్కీలో 'సైబర్ సెక్యూరిటీ ఇన్ పవర్ సెక్టార్'

రాయదుర్గం, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కళాశాలలో సైబర్ సెక్యూరిటీ ఇన్ పవర్ సెక్టార్ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్కీ డైరెక్టర్ డాక్టర్ జి.రామేశ్వర్‌రావు మాట్లాడుతూ.. సైబర్ సెక్యూరిటీ ఇన్ పవర్ సెక్టార్, స్ట్రాటజిక్ మేనేజ్‌మెంట్ అండ్ ఫైనాన్సియల్ అక్యుమెన్, లీన్‌సిక్స్ సిగ్మాగ్రీన్‌బెల్ట్, ఇంజనీరింగ్ డిజైన్ యూజింగ్ సాలిడ్ వర్క్స్, రెన్యూవబుల్ ఎనర్జీ టెక్నాలజీస్ మొదలైన కోర్సుల్లో శిక్షణకు దేశంలోని పలు రాష్ట్రాల నుంచి అభ్యర్థులు వచ్చారన్నారు. కార్యక్రమంలో వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

నాలాను తలపిస్తున్న రోడ్డు

గచ్చిబౌలి, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): కొండాపూర్ డివిజన్ ప్రేమ్‌నగర్ బి-బ్లాక్‌లో మురుగు నీరు రోడ్డుపై పారుతోంది. కనీసం నడవలేని పరిస్థితి నెలకొందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోజుల తరబడి డ్రైనేజీ నీరు రోడ్లపై పారుతున్నా పట్టించుకున్న వారే లేరని, దుర్వాసనతో ఇళ్లలో ఉండలేని పరిస్థితి నెలకొందని వాపోతున్నారు. దీనికి తోడు దోమలు ఎక్కువ కావడంతో ఎటువంటి అనారోగ్యాలు వస్తాయోనని భయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.



కొండాపూర్ ప్రేమ్‌నగర్ బి-బ్లాక్‌లో రోడ్డుపై పారుతున్న మురుగునీరు



పైపులైన్ నుంచి లీక్ అయిన నీటిని మ్యాన్‌హోల్‌లోకి పంపుతున్న ట్రాఫిక్ పోలీసులు

తాగునీటి పైపులైన్‌కు లీక్.. రోడ్డుపై నిలిచిన నీరు డ్రైనేజీలోకి మళ్లింపు

మియాపూర్, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): తాగునీటి పైప్‌లైన్ పగలడం వల్ల రోడ్డుపై నిలిచిన నీటిని మియాపూర్ పోలీసులు డ్రైనేజీలోకి మళ్లించారు. మియాపూర్ హెచ్‌డీఎఫ్‌సీ రోడ్డులో బుధవారం తాగునీటి పైపు లీక్ అయింది. దీంతో నీరు రోడ్డుపై చేరడంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడ్డారు. సమాచారం అందుకున్న మియాపూర్ ట్రాఫిక్ పోలీసులు జేసీబీ సాయంతో రోడ్డుపై నిలిచిన నీటిని డ్రైనేజీలోకి మళ్లించి వాహనాల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చేశారు.

బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ప్రారంభం



కోటక్ ఇండియా జూనియర్ ఇంటర్నేషనల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌ను గచ్చిబౌలిలోని గోపీచంద్ అకాడమీలో ప్రారంభించిన క్రీడా మంత్రి వాకిటి శ్రీహరి. కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ క్రీడా శాఖ సలహాదారుడు ఏపీ జితేందర్ రెడ్డి, శాట్ చైర్మన్ శివసేనారెడ్డి.

- హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి)

వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరు వ్యక్తుల మృతి

చందానగర్, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. ఈ సంఘటనలు చందానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిశాలోని బీజాపూర్ జిల్లా చందన్‌పూర్ గ్రామానికి చెందిన రాకేష్ జిన్నా(39) జీవనోపాధి కోసం కోసం నగరానికి వచ్చి ఈసీఐఎల్‌లో నివాసం ఉంటూ ప్లంబర్‌గా పనిచేస్తున్నాడు. ఈ నెల 16న రాత్రి 8.30 గంటలకు అపర్ణ కన్‌స్ట్రక్షన్‌కు వెళ్లేందుకు ద్విచక్రవాహనంపై పీజేఆర్ ఎన్‌క్లేవ్ రోడ్డులో మ్యాన్‌హోల్ గుంత దాటుతుండగా అదుపు తప్పి కిందపడ్డాడు. తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు గాంధీ ఆసుపత్రికి తరలించారు. పరిశీలించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు తెలిపాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఆగి ఉన్న వాహనాన్ని ఢీకొని మరో వ్యక్తి..

రోడ్డు పక్కన ఆగి ఉన్న వాహనాన్ని ఢీకొనడంతో వ్యక్తి మృతిచెందిన సంఘటన చందానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రంగారెడ్డి జిల్లా తిమ్మాపూర్ గ్రామానికి చెందిన ఎం.తరుణ్ (25) ఆర్‌సీ పురం సాయినగర్‌లో ఉంటూ ర్యాపిడో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. మంగళవారం స్కూటీపై గోపన్‌పల్లి నుంచి లింగంపల్లి వైపు వస్తుండగా నల్లగండ్ల ఫ్లైఓవర్‌పై రోడ్డు పక్కన నిలిచి ఉన్న చెత్త ట్రక్‌ను వెనుక నుంచి ఢీకొట్టాడు. దీంతో తీవ్ర గాయాలై మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.

వారం రోజుల్లో 13 మంది సైబర్ నేరగాళ్లు అరెస్ట్

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో నమోదైన సైబర్ నేరాలకు సంబంధించి 6 కేసులను ఛేదించి 13 మంది సైబర్ నేరగాళ్లను అరెస్ట్ చేసినట్లు సైబర్ క్రైం అధికారులు తెలిపారు. అరెస్టయిన వారిలో ఐదు ట్రేడింగ్ మోసాలకు సంబంధించి 9 మంది, పార్ట్‌టైం జాబ్ మోసానికి సంబంధించి నలుగురిని అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి 7 మొబైల్స్ స్వాధీనం చేసుకున్నారు. 37 సైబర్ నేరాల కేసులకు సంబంధించి కోర్టు ద్వారా 134 మందికి రూ.53.47 లక్షలు రీఫండ్ ఇప్పించినట్లు తెలిపారు.



నిన్న: శిథిలమైన మ్యాన్‌హోల్



నేడు: మ్యాన్‌హోల్‌కు మరమ్మతులు చేసిన దృశ్యం

మ్యాన్‌హోల్‌కు మరమ్మతు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

కుత్బుల్లాపూర్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ డివిజన్ పద్మానగర్ ఫేజ్-2లోని రింగురోడ్డు నుంచి ఎంఎన్‌రెడ్డినగర్ వెళ్లే రోడ్డు మధ్యలో శిథి లమైన మ్యాన్‌హోల్‌కు మరమ్మతు చేసేందుకు అధికారులు తవ్వించి వారం రోజులుగా అలాగే వదిలేశారు. దీంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను తెలియజేస్తూ ఈనెల 18న ఆంధ్రజ్యోతి 'ఇలా తవ్వి వదిలేస్తే ఎలా..?' అనే శీర్షికన కథనం ప్రచురించింది. దీనికి స్పందించిన అధికారులు బుధవారం ఆ మ్యాన్‌హోల్‌కు మరమ్మతు చేయించారు. సమస్యను పరిష్కరించేందుకు సహకరించిన 'ఆంధ్రజ్యోతి'కి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.



సమావేశంలో పాల్గొన్న దళిత సంఘాల నాయకులు

దళితుడిపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

● దళిత సంఘాల డిమాండ్

షాపూర్‌నగర్, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): దళిత నాయకుడు ఎన్ఎస్ రాజుపై దాడిచేసిన వారిని వెంటనే గుర్తించి అరెస్టు చేయాలని ప్రజా సంఘాలు, దళిత సంఘాలు డిమాండ్ చేశాయి. సూరారం శివాలయనగర్‌లోని అంబేడ్కర్, బాబూజగ్జీవన్ రామ్ భవన్‌లో దళిత ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి ప్రేమ్‌కుమార్ అధ్యక్షతన దళితులు, ప్రజాసంఘాల ముఖ్యులు సమావేశమయ్యారు. దళితులపై జరుగుతున్న దాడులకు నిరసనగా ర్యాలీ నిర్వహించారు. సమావేశంలో ఐఎన్‌టీయూసీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అఖిల భారత రాష్ట్రీయ దళిత సేన ఓబీసీ జాతీయ అధ్యక్షుడు గూడ ఐలయ్యగౌడ్, దళిత సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు బూదాల అమర్‌బాబు, దళిత సేన జాతీయ అధ్యక్షుడు డాక్టర్ అవిజే జేమ్స్ మాట్లాడుతూ, రాజుపై దాడిచేసిన వారిని తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. దళితులపై దాడులు జరిగితే ఐక్యంగా ప్రతిఘటిస్తామని హెచ్చరించారు. అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ మేడ్చల్ శంకర్‌రెడ్డి, సూరారం సీఐ సుధీర్‌కృష్ణలు దాడిచేసిన వారిని అరెస్టు చేస్తానని హామీ ఇవ్వడంతో నిరసన ర్యాలీని విరమించారు. కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు వై. బాల్‌రాజు, బుచ్చన్న, సిద్దయ్య, నరసింహ, జీజే. రత్నం, కాటం దేవయ్య, బూర్గు రవి, చైతన్య, గట్టు అశోక్, మేకల బాలయ్య తదితరులు పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న బీజేపీ నాయకులు

రోడ్లను బాగు చేయాలని బీజేపీ ఆందోళన

నిజాంపేట, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి) : నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి కౌసల్యల కాలనీలో 15 రోజుల క్రితం ప్రధాన రోడ్డును తవ్వి వదిలేయడాన్ని నిరసిస్తూ బీజేపీ బాచుపల్లి మండల అధ్యక్షుడు ప్రసాద్ రాజు ఆధ్వర్యంలో ఆ రోడ్డులో బీజేపీ నాయకులు బుధవారం ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్ రాజు మాట్లాడుతూ, రోడ్డు మరమ్మతు చేపట్టాలని ఏప్రిల్ నెలలో హెచ్ఆర్‌సీ కార్యాలయంలో కాలనీవాసులు వినతిపత్రం అందజేస్తే వేసవి కాలం ముగిసిన తర్వాత వచ్చి రోడ్డును తవ్వడం కార్పొరేషన్ ఇంజినీరింగ్ అధికారుల అవగాహన రాహిత్యానికి నిదర్శనమన్నారు. అధికారులు నిర్లక్ష్యంగా రోడ్డును తవ్వి వదిలేయడంతో అక్కడ వర్షం నీరు చేరి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే రోడ్డును పూర్తి స్థాయిలో అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలను చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో నారాయణ మూర్తి, సతీష్‌కుమార్, సురేష్, ఉదయ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



ఫాక్స్ సాగర్ చెరువు వద్ద నిరసన తెలుపుతున్న ప్లాట్స్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు

చెరువు, ప్లాట్లలోకి మురుగునీరు వదలొద్దు!

● శ్రీవేంకటేశ్వర ప్లాట్స్ ఓనర్స్ అసోసియేషన్

పేట్‌బషీరాబాద్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): మురుగు నీటిని కావాలనే ఫాక్స్ సాగర్ చెరువుతో పాటు తమ ప్లాట్లలోకి వదులుతున్నారని శ్రీవెంకటేశ్వర ప్లాట్స్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఆరోపించారు. ఇరిగేషన్ అధికారి చర్యను తప్పుపడుతూ ఫాక్స్ సాగర్ ఉమామహేశ్వరి కాలనీ సమీపంలో వారు నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్లాట్స్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ, కొంపల్లి మున్సిపల్‌లోని సర్వే నెంబర్లు 124 నుంచి 125, 126ల్లో 1994లో వెంచర్ వేసి 2020 సంవత్సరం వరకు ప్లాట్ల క్రయ, విక్రయాలు జరిపారని తెలిపారు. వెంచర్‌లో మొత్తం 406 పాట్లు ఉండగా, వాటిలో రూమ్‌లు నిర్మించుకొని, కరెంట్ బిల్లులు, ఎల్ఆర్ఎస్ ఫీజు కట్టి క్రమబద్ధీకరించుకున్నామని తెలిపారు. అయితే, ఫాక్స్ సాగర్ చెరువులోకి మురుగు చేరకుండా రూ. కోటీ 90 లక్షలతో పైప్‌లైన్ వేశారని, ఆ పైప్‌లైన్‌లో పోయే మురుగు నీటిని కావాలనే ఇరిగేషన్ అధికారి రామారావు అడ్డుకట్ట వేసి, చెరువుతో పాటు తమ ప్లాట్లలోకి వదులుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై హైడ్రా అధికారులు ఫిర్యాదు చేశామన్నారు. ఎంతో కష్టపడి తాము ఈ ప్లాట్లను కొనుగోలు చేశామని, మురుగు నీరు తమ ప్లాట్లలోకి, చెరువులోకి చేరకుండా చూడాలని అధికారులను అసోసియేషన్ సభ్యులు వేడుకున్నారు.

లీకేజీతో తాగునీరు వృథా

షాపూర్‌నగర్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి) : గోదావరి పైప్‌లైన్ కంట్రోలింగ్ వాల్ లీకేజీ కారణంగా ప్రజావసరాలకు వినియోగపడాల్సిన తాగునీరు వృథాగా పోతోంది. సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేదని, స్థానికులు మండిపడుతున్నారు. షాపూర్‌నగర్ నుంచి రంగా, భుజంగా సినిమా థియేట్ల ముందు నుంచి వెళ్లే రోడ్డులో వాల్ లీకేజీ కారణంగా ఎంతోనీరు వరదలా సుమారు కిలో మీటర్ వరకు చెరువులా మారింది. అధికారులు తక్షణమే స్పందించి వాల్‌కు మరామత్తులు చేయాలని కోరుతున్నారు.



లీకేజీతో రోడ్డుపై పారుతున్న తాగునీరు

బాబోయ్ భౌభౌలు!



కాలనీల్లో పెరిగిన వీధికుక్కల బెడద

రోడ్డుపైకి వచ్చేందుకు జంకుతున్న జనం

నివారణపై అధికారుల నిర్లక్ష్యం

కుత్బుల్లాపూర్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): ఇటీవల కాలంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు కాలనీలు, బస్తీల్లో వీధి కుక్కల బెడద విపరీతంగా పెరిగిపోయింది. దీంతో చిన్న పిల్లల నుంచి పెద్దవారి వరకు ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే భయపడే పరిస్థితులు నెలకొన్నాయి. ఉదయం వాకింగ్‌కు వెళ్లే వారు, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, విధులు ముగించుకొని రాత్రి వేళలో ఇంటికి వచ్చే వారు వీధి కుక్కల గుంపులను చూసి భయాందోళనకు గురవుతున్నారు. కాలనీల్లో ముఖ్యంగా చిన్న పిల్లలపై కుక్కలు ఎక్కువ దాడి చేస్తున్నాయి. పాఠశాలలకు వెళ్లే చిన్నారుల వెంట పడి మరీ దాడి చేసి గాయపర్చడం, కొన్నిసార్లు దాడికి యత్నించడం వంటి ఘటనలు తల్లిదండ్రులను తీవ్ర ఆందోళనకు గురి చేస్తున్నాయి. ఇటీవల బౌరంపేటలో పాల ప్యాకెట్ కోసం కిరాణా దుకాణానికి వెళ్లిన బాలుడు, నిజాంపేటలో రోడ్డుపై ఆడుకుంటున్న బాలుడు, కొంపల్లి ఎన్‌సీఎల్ కాలనీలో ఆరు నెలల క్రితం చిన్నారులపై వీధి కుక్కలు దాడి చేసి గాయపర్చడం వంటి ఘటనలు మర్చిపోలేం.

ఎందుకు పెరుగుతున్నాయంటే..

వీధి కుక్కల బెడద తీవ్రతరం కావడానికి ఎన్నో కారణాలున్నాయి. పారిశుధ్య నిర్వహణ సక్రమంగా లేకపోవడం, రోడ్ల పక్కన పేరుకుపోయిన చెత్తకుప్పల్లో ఆహారం దొరుకుతుందని కుక్కలు అక్కడికి చేరుకుంటున్నాయి. దీంతో ఆయా ప్రాంతాల్లో కుక్కల బెడద పెరిగిపోతోంది. మరోవైపు కుక్కల సంతాన నిరోధక శస్త్రచికిత్సలు ఆశించిన స్థాయిలో జరగడం లేదు. కుక్కల బెడద లేకుండా చేస్తామని చెబుతున్న అధికారులు ఆదిశగా చర్యలు చేపట్టకపోవడంతో సత్ఫలితాలు రావడం లేదనే విమర్శలు వస్తున్నాయి.



మెట్టుకానిగూడ నుంచి జీడిమెట్లకు వెళ్లే రోడ్డుపై తిష్టవేసిన కుక్కలు

నివారణ మార్గాలు..

వీధి కుక్కలను పట్టుకుని టీకాలు వేయడం, శస్త్ర చికిత్సలు చేయించి తిరిగి వాటిని కాలనీలు, బస్తీల్లోనే వదిలిపెట్టడం కాకుండా ఆశ్రయ కేంద్రాల్లో పెట్టాలని ప్రజలు సూచిస్తున్నారు. జనావాసాల మధ్య చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలి. కుక్కలు పెరిగిపోకుండా అధికారులు కట్టుదిట్టమైన ప్రణాళిక రూపొందించాలి. పెంపుడు కుక్కలను బహిరంగ ప్రాంతాల్లో వదిలిపెట్టే వారి పట్ల అధికారులు చర్యలు తీసుకోవాలి. వీధి కుక్కల సమస్య కేవలం జంతు సంరక్షణకు సంబంధించింది మాత్రమే కాదని, ప్రజల భద్రతకు కూడా సంబంధించిన అంశంగా పరిగణించాలని ప్రజలు కోరుతున్నారు. అధికారులు తీసుకొనే చర్యలకు ప్రజలు సహకరిస్తేనే వీధి కుక్కల సమస్యను అరికట్టేందుకు అవకాశం ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.



కుత్బుల్లాపూర్ డివిజన్ అంబేడ్కర్‌నగర్‌లో రోడ్డుపై వీధి కుక్కల గుంపు



చింతల్ డివిజన్ వివేకానందనగర్‌లోని చెత్త కుప్పల్లో వ్యర్థాలను తింటున్న కుక్కలు (ఫైల్)

రాజీవ్‌గాంధీకి ఘన నివాళి

కుత్బుల్లాపూర్ జోన్ బృందం, (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో భారతరత్న, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతిని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. షాపూర్‌నగర్‌లోని తన నివాసం వద్ద మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్, బాచుపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కొలన్ హన్మంత్‌రెడ్డి, కొంపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద పట్టణ అధ్యక్షుడు బి. ప్రశాంత్‌గౌడ్ రాజీవ్ గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, రాజీవ్‌గాంధీ సేవలు యువతకు ఆదర్శనీయమన్నారు.. ఐటీ రంగాన్ని దేశానికి పరిచయం చేసిన గొప్ప నాయకుడు రాజీవ్‌గాంధీని అన్నారు.



రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న శ్రీశైలంగౌడ్



కొంపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



బాచుపల్లిలో నివాళులర్పిస్తున్న కొలన్ హన్మంత్‌రెడ్డి తదితరులు

ప్రజల సమస్యలు పరిష్కరించడమే ధ్యేయం

● ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

దుండిగల్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి) : ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడమే తన ధ్యేయమని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన సంక్షేమ సంఘాల ప్రతినిధులు, ప్రజలు బుధవారం ఆయనను శంభీపూర్‌లోని కార్యాలయంలో కలిసి తమ సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ, ప్రజలు తెలిపిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు.



ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును కలిసిన సంక్షేమ సంఘాల ప్రతినిధులు



వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మల్లారెడ్డి తదితరులు

ఉచిత వైద్యశిబిరాలు అభినందనీయం

● బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మల్లారెడ్డి

జీడిమెట్ల, ఆగస్టు20 (ఆంధ్రజ్యోతి): పేదల కోసం ఉచిత వైద్యశిబిరాలు నిర్వహించడం అభినందనీయమని బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్. మల్లారెడ్డి అన్నారు. జీడిమెట్ల, గాంధీనగర్ ఇండస్ట్రియల్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో బుధవారం జేబీఏ కార్యాలయంలో కిమ్స్ ఆసుపత్రి సౌజన్యంతో మహిళలకు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం ఏర్పాటు చేశారు. శిబిరాన్ని ప్రారంభించిన మల్లారెడ్డి మాట్లాడుతూ, ఇండస్ట్రియల్ అసోసియేషన్ వారు మహిళల కోసం ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జేబీఏ అధ్యక్షుడు కె.సాయికిశోర్, ఐలా చైర్మన్ వీడీఎస్ఎన్‌రాజు, సీఐఐ డివిజినల్ చైర్మన్ ఆర్.ప్రసాద్‌రెడ్డి, గాంధీనగర్ ఇండస్ట్రియల్ అసోసియేషన్ చైర్మన్ స్వామిగౌడ్, బీజేపీ నాయకులు ఎంఎస్ వాసు, జిల్లాఉపాధ్యక్షుడు బక్కా శంకర్‌రెడ్డి, సత్తిబాబు, విజయేందర్‌రెడ్డి, కేశవ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



నివాసాల ప్రాంతంలోని చెత్తకుప్పల్లో సంచరిస్తున్న పాము

ఎస్‌ఆర్‌నాయక్‌నగర్‌లో పాముల బెడద

జీడిమెట్ల,ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ సర్కిల్ సుభాష్‌నగర్ డివిజన్ ఎస్ఆర్‌నాయక్ నగర్ కాలనీవాసులు ఇళ్ల మధ్యలో పాముల బెడదతో ప్రాణాలను అరిచేతిలో పెట్టుకుని జీవిస్తున్నారు. ఎస్ఆర్ నాయక్‌నగర్‌లో ఎక్కడకక్కడ పేరుకుపోయిన చెత్తకుప్పలు, ముళ్ల కంపలు పాములకు ఆవాసాలుగా మారాయి. ఈ నేపథ్యం లో పది రోజుల క్రితం కాలనీవాసులు కుత్బుల్లాపూర్ సర్కిల్ కమిషనర్‌ను కలిసి నివాసప్రాంతాల్లో చెత్తకుప్పలను తొలగించి పాముల బెడదను నివారించాలని విన్నవించుకున్నా పట్టించుకోలేదని కాలనీ మాజీ అధ్యక్షుడు చారి ఆవే దన వ్యక్తం చేశారు. పాముల కారణంగా చిన్నారులు పాఠశాలలకు వెళ్లొచ్చేందుకు భయపడుతున్నారని అధికారులు వెంటనే ఎస్ఆర్ నాయక్ నగర్‌లోని చెత్తకుప్పలు, ముళ్లకంపలను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.

మండపాల వద్ద డీజే సిస్టమ్ వద్దు: ఏసీపీ

పేట్‌బషీరాబాద్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): వినాయక మండపాలల్లో డీజే సిస్టమ్ ఏర్పాటు చేయరాదని పేట్‌బషీరాబాద్ ఏసీపీ బాలగంగిరెడ్డి అన్నారు. పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గణేష్ మండపాల నిర్వాహకులు, యూత్ సభ్యులు, అసోసియేషన్ సభ్యులతో పోలీస్ స్టేషన్‌లో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ, వినాయక మండపాల నిర్వాహకులు తప్పని సరిగా ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. మండపం వద్ద నీటి డ్రమ్‌లు, ఇసుక, వలంటీర్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలిగే విధంగా మండపాల వద్ద మైక్‌లను పెట్టవద్దని, సమయ పాలన పాటించాలని ఏసీపీ ఆదేశించారు. రోడ్లను ఆక్రమించి మండపాలను ఏర్పాటు చేయొద్దని, ప్రశాంత వాతావరణంలో నవ రాత్రులను జరుపుకోవాలని సూచించారు. సమావేశంలో పేట్‌బషీరాబాద్ సీఐ విజయ్ వర్ధన్, ఎస్ఐలు ధర్మేష్, మహేశ్వర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఏసీపీ బాలగంగిరెడ్డి

తల్లిదండ్రులు గర్వపడేలా ఉన్నత శిఖరాలకు ఎదగాలి

● ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

దుండిగల్, ఆగ స్టు 20 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులు కష్టపడి చదివి తల్లి దండ్రులు గర్వపడేలా ఎదగాలని ఎంఎల్ఆర్ఐటీ వ్యవస్థాపక కార్యదర్శి, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి సూచించారు. దుండిగల్ ఎంఎస్ఆర్ఐటీ కళాశాలలో బుధవారం జరిగిన 21వ ఓరియెంటేషన్ డే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు తమ కెరియర్‌ను దృష్టిలో పెట్టుకుని చదవాలన్నారు. కార్యక్రమంలో చైర్మన్ మర్రి లక్ష్మణ్ రెడ్డి, ప్రిన్సిపల్ డా.కె. శ్రీనివాస్‌రావు, డైరెక్టర్ అనుశ్రేయరెడ్డి, కోశాధికారి మమతారెడ్డి పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న రాజశేఖర్‌రెడ్డి

మహిళల ఆరోగ్యంపై అవగాహన

దుండిగల్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): దుండిగల్ మున్సిపల్ కార్యాలయంలో బుధవారం సహాజ్ ఎన్‌జీఓ ఆధ్వర్యంలో మహిళా పొదుపు సంఘాల సభ్యులకు పరిశుభ్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. మున్సిపాలిటీ చేపట్టిన 100 రోజుల కార్యక్రమాల్లో భాగంగా ఏర్పాటు చేసిన ఈ సదస్సులో మహిళలు ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించి పలు సలహాలు, సూచన లు ఇచ్చారు. అదే విధంగా ప్లాస్టిక్‌ను ఉపయోగిస్తే వచ్చే అనర్థాలను వివరించా రు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరనాయక్, మెప్మా పీడీ విజయలక్ష్మి, అనిల్, మంజుల, ఎన్‌జీఓ ప్రతినిధులు అనూష, మౌనిక, సారిక పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

పేట్‌బషీరాబాద్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): ప్రాగా టూల్స్ సబ్ స్టేషన్ పరిధిలో ఫీడర్ మరమ్మతుల కారణంగా గురువారం విద్యుత్ ఉండదని ఏఈ జ్ఞానేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. బాలాజీ ఆస్పత్రి, వెన్‌సాయి ఎన్‌క్లేవ్ ఫీడర్లలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ ఉండదని, వినియోగదారులు సహకరించాలని ఏఈ కోరారు.

బాల కార్మికులకు విముక్తి

● జార్ఖండ్ నుంచి తెలంగాణకు అక్రమంగా తరలింపు

● ఎన్‌హెచ్‌ఆర్‌సీకి అప్పగించిన సైబరాబాద్ పోలీసులు

కొందుర్గు, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): జార్ఖండ్ నుంచి తెలంగాణకు అక్రమంగా తరలించిన ఆరుగురు బాల కార్మికులను గుర్తించి వారికి విముక్తి కల్పించిన ఘటన బుధవారం రంగారెడ్డి జిల్లా కొందుర్గు పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సైబరాబాద్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తమ పిల్లలకు పరిశ్రమల్లో పనులు కల్పిస్తామని చెప్పి అక్రమంగా ఇతర రాష్ట్రాలకు తరలించారని కొందరు తల్లితండ్రులు జార్ఖండ్ రాష్ట్రం బోరియో పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అప్రమత్తమైన అక్కడి పోలీసులు యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ సెక్షన్ 43 ప్రకారం 62/2025 సెక్షన్ కింద కేసు నమోదు చేశారు. బాలబాలికలను ఇతర రాష్ట్రాలకు తరలించిన విషయం ఆ రాష్ట్రంలో దావనంలా వ్యాపించడంతో జాతీయ మానవహక్కుల సంఘం రంగంలోకి దిగింది. బాల బాలికలను ఏ రాష్ట్రానికి తరలించారన్న విషయంపై ఆరా తీయగా జార్ఖండ్ నుంచి రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలం రాంచంద్రాపురానికి తరలించి సమీపంలో ఉన్న ఓ పరిశ్రమలో పని చేయిస్తున్నట్లుగా గుర్తించారు. ఈ విషయాన్ని ఎన్‌ఎచ్‌ఆర్‌సీ బృందం సభ్యులు సైబరాబాద్ కమిషనరేట్‌లో మంగళవారం ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. కమిషనరేట్‌లో ఉన్న పోలీస్ ఉన్నతాధికారులు కొందుర్గు పోలీసులకు సమాచారం అందించి జాతీయ మానవ హక్కుల బృందానికి సహకరించాల్సిందిగా ఆదేశించారు. రాంచంద్రాపూరం సమీపంలో ఒక గెస్టహౌస్‌లో ఉంచినట్లు సమాచారం అందుకున్న కొందుర్గు పోలీసులు ఎన్‌హెచ్‌ఆర్‌సీ బృందానికి సమాచారం ఇచ్చి దాడులు నిర్వహించారు. జార్ఖండ్‌కు చెందిన ఐదుగురు బాలికలు, ఒక బాలుడిని ఎన్‌హెచ్‌ఆర్‌సీ బృందానికి అప్పగించారు. వారిని బృందం సభ్యులు జార్ఖండ్‌కు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం.

ఆటో డ్రైవర్ల లైసెన్సుల్లోని తప్పులు సరి చేయాలి

జీడిమెట్ల,ఆగస్టు20(ఆంధ్రజ్యోతి): తెలంగాణలో ఆటో డ్రైవర్ల లైసెన్సుల్లో దొర్లిన తప్పులను సరిచేసి, వారు ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలను పొందేలా చూడాలని ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ ఎం. చంద్రశేఖర్‌గౌడ్‌కు ప్రోగ్రెసివ్ ఆటో మోటార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. లైసెన్సుల్లో ఇంటి పేరు, పేరు, పుట్టిన తేదీల్లో తప్పులు ఉండటంతో ఆటో డ్రైవర్లు తీవ్రంగా నష్టపోతున్నారని, ప్రధానంగా మేడ్చల్ డీటీఓ తప్పులను సరి చేయడానికి ఒప్పుకోవడం లేదని అన్నారు. వెంటనే కమిషనర్ మేడ్చల్ డీటీఓ రఘునందన్‌గౌడ్‌కు ఫోన్‌చేసి చిన్నచిన్న తప్పులను సరిచేయాలని ఆదేశించారు. కార్యక్రమలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వి.ప్రవీణ్, నాయకులు జి.లింగం గౌడ్, మహ్మద్‌అఫ్జల్ పాల్గొన్నారు.

కార్మికుడికి న్యాయం చేయాలి

● కార్మిక నాయకుడు మదన్‌గౌడ్

షాపూర్‌నగర్, ఆగస్టు 20(ఆంధ్ర జ్యోతి): కార్మికులకు అన్యాయం చేసే యాజమాన్యంపై పోరాటం చేసి న్యాయం జరిగేలా చూస్తానని శ్రమశక్తి గ్రహీత, కార్మిక నాయకుడు ముద్దాపురం మదన్‌గౌడ్ అన్నారు. జీడిమెట్ల పారిశ్రామిక వాడలోని టార్క్ ఇండియా కంపెనీలో బి.మహేశ్వర్ మూడేళ్లుగా పని చేస్తున్నాడు. పరిశ్రమలోని ప్రింటింగ్ మిషన్ వద్ద పని చేస్తుండగా ప్రమాదవశాత్తు ఆయన చేతి వేళ్లు తెగిపోయాయి. ప్రమాదం జరిగినప్పుడు అతడిని పర్మినెంట్ ఉద్యోగిగా నియమిస్తామని హామీ ఇచ్చిన పరిశ్రమ యాజమా న్యం... ఆ తర్వాత అతడిని ఉద్యోగం నుంచి తొలగించి ఎలాంటి సాయం చేయలేదని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ విషయం తెలిసిన వెంటనే మదన్‌గౌడ్ కంపెనీకి చేరుకొని ప్రమాద ప్రదేశాన్ని పరిశీలించారు. కార్మికుడికి న్యాయం చేయాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.